ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 22.06.2026 సమయం:07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఈరోజు నుండి రెండు రోజుల పాటు న్యూఢిల్లీలో బ్రిక్స్ జాతీయ భద్రతా సలహాదారుల సమావేశం జరుగుతుంది.

2. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు మధ్యప్రదేశ్, షియోపూర్ జిల్లాలోని కునో నేషనల్ పార్క్ ను సందర్శిస్తారు.

3. అమెరికా, ఇరాన్ దేశాల మధ్య కుదిరిన తాత్కాలిక ఒప్పందాన్ని బలోపేతం చేయడానికి ఇరు దేశాల మధ్య ఉన్నత స్థాయి ప్రత్యక్ష చర్చలు ప్రారంభమయ్యాయి.

4. ఈ నెల 27వ తేదీ వరకు అస్సాం, మేఘాలయ రాష్ట్రాలలో అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

------------------------------

**BRICS - NSA MEETING**

ఈరోజు నుండి రెండు రోజుల పాటు న్యూఢిల్లీలో బ్రిక్స్ జాతీయ భద్రతా సలహాదారుల సమావేశం జరుగుతుంది. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. ఈ కూటమిలోని 11 సభ్య దేశాల భద్రతా అధిపతులు ఈ సమావేశంలో పాల్గొంటారు. భారత్, బ్రెజిల్, చైనా, ఈజిప్ట్, ఇథియోపియా, ఇండోనేషియా, ఇరాన్, రష్యా, సౌదీ అరేబియా, దక్షిణాఫ్రికా, UAE ఈ కూటమిలో ఉన్నాయి. నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న సాంప్రదాయేతర భద్రతా సవాళ్లు' అనే ఇతివృత్తంపై ఈ సదస్సు దృష్టి సారిస్తుంది. సైబర్ భద్రత, డిజిటల్ లోపాలు, కృత్రిమ మేధస్సు ఆధారిత ముప్పులను కూడా సదస్సులో

పరిశీలిస్తారు. ఉగ్రవాద నిరోధకం, సమాచార-కమ్యూనికేషన్ సాంకేతికతల వినియోగంలో భద్రతపై ఇటీవల జరిగిన బ్రిక్స్ సంయుక్త కార్యాచరమ బృందాల ఫలితాలను జాతీయ భద్రతా సలహాదారులు, ప్రతినిధి బృందాల అధిపతులు సమీక్షిస్తారు. భారత్ అధ్యక్షతన నాల్గవ సారి ఈ బ్రిక్స్ సమావేశం జరుగుతోంది. ఇంతకుముందు 2012, 2016, 2021 లలో భారత్ ఈ కూటమికి నాయకత్వం వహించింది.

**NSD**

--------------------------------

**PREZ - KUNO NATIONAL PARK**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు మధ్యప్రదేశ్, షియోపూర్ జిల్లాలోని కునో నేషనల్ పార్క్ ను సందర్శిస్తారు. ఈ పర్యటనలో భాగంగా రాష్ట్రపతి పార్క్ లో సఫారీ చేసి, చిరుతల పునరుద్ధరణ ప్రాజెక్ట్ పురోగతిని సమీక్షిస్తారు. ఈ ప్రాజెక్ట్ లో స్థానికుల పాత్ర, వారి అనుభవాలను తెలుసుకోవడానికి చీతా మిత్రలు, చీతా ట్రాకర్లుగా పనిచేస్తున్న సహరియా తెగ సభ్యులతో పాటు, స్థానిక అటవీ సిబ్బంది, టూరిస్ట్ గైడ్‌లతో సంభాషిస్తారు. అనంతరం, రాష్ట్రపతి షియోపూర్ నుండి గ్వాలియర్‌కు బయలుదేరుతారు. ఆ తర్వాత భారత వైమానిక దళానికి చెందిన ప్రత్యేక విమానంలో తిరిగి న్యూఢిల్లీకి చేరుకుంటారు.

**NSD**

--------------------------------

**NTA UGC NET EXAM**

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఈరోజు నుండి యుజిసి నెట్ 2026 పరీక్షలను ప్రారంభిస్తుంది. ఈ జాతీయ స్థాయి అర్హత పరీక్ష - కంప్యూటర్ ఆధారిత పరీక్ష విధానంలో ఈ నెల 30వ తేదీ వరకు, ప్రతిరోజూ రెండు షిఫ్టులలో నిర్వహిస్తుంది. జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాలకు అర్హత సాధించాలనుకునే, PhD కోర్సుల్లో ప్రవేశం పొందాలనుకునే అభ్యర్థుల కోసం ఈ UGC NET పరీక్ష నిర్వహిస్తారు.

అభ్యర్థులు తమ అడ్మిట్ కార్డ్ లను డౌన్‌లోడ్ చేసుకోవాలని, పరీక్షకు సంబంధించిన అన్ని వివరాలను జాగ్రత్తగా సరిచూసుకోవాలని NTA సూచించింది. అభ్యర్థులు పరీక్ష రోజు కంటే ముందే తమ పరీక్ష తేదీ, షిఫ్ట్, సమయం, కేటాయించిన పరీక్షా కేంద్రాన్ని ఖచ్చితంగా తనిఖీ చేసుకోవాలని పేర్కొంది. అంతేకాకుండా, దివ్యాంగులు పరీక్షా కేంద్రం ఉన్న ప్రదేశం, అక్కడ ఉన్న వసతులపై ముందే ఒక అవగాహనకు రావడానికి, తమకు కేటాయించిన కేంద్రాలను ముందుగానే సందర్శించాలని సూచించింది.

**NSD**

--------------------------------

**PM - YOGA DAY**

అంతర్జాతీయ యోగా దినోత్సవం 2026ను ప్రపంచవ్యాప్త వేడుకగా మార్చినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రపంచ దేశాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆరోగ్యం, శ్రేయస్సును పెంపొందించుకునే ఉమ్మడి లక్ష్యంతో, అన్ని రంగాలకు చెందిన ప్రజలను, వివిధ దేశాలను యోగా ఒకతాటిపైకి తీసుకురావడం ఎంతో ప్రోత్సాహకరంగా ఉందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో యోగాను తమ దైనందిన జీవితంలో ఒక భాగంగా మార్చుకోవడానికి మరింత మందికి స్ఫూర్తినిస్తుందని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు.

**NSD**

--------------------------------

**GOYAL SCHOOL INAUGURATIION**

మలాడ్‌లో కొత్తగా నిర్మించిన లిబర్టీ గార్డెన్ మున్సిపల్ పాఠశాల భవనాన్ని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వికసిత భారత్ నిర్మాణానికి విద్యపై దృష్టి పెట్టడం ఎంతో కీలకమని అన్నారు. ఈ పాఠశాల భవనంలో సుమారు 1,530 మంది విద్యార్థులకు వసతి కల్పించే సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఇందులో డిజిటల్ తరగతి గదులు, సైన్స్, కంప్యూటర్ లాబొరేటరీలు, లైబ్రరీ వంటి ఆధునిక వసతులు కల్పించారు. ముంబై మేయర్ రీతూ తావ్డే మాట్లాడుతూ.. ఈ పాఠశాలలో

త్వరలోనే CBSE కరికులమ్ కింద ప్రవేశాలు ప్రారంభమవుతాయని, ఇది మలాడ్, దాని పరిసర ప్రాంతాల విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని అన్నారు.

**NSD**

--------------------------------

**REV IRAN-US SWISS TALKS**

అమెరికా, ఇరాన్ దేశాల మధ్య కుదిరిన తాత్కాలిక ఒప్పందాన్ని బలోపేతం చేయడానికి, అలాగే పశ్చిమ ఆసియా ఘర్షణలను ముగించే దిశగా ప్రయత్నాలను ముందుకు తీసుకెళ్లడానికి స్విట్జర్లాండ్‌లోని బర్గెన్‌స్టాక్‌లో ఇరు దేశాల ప్రతినిధి బృందాల మధ్య ఉన్నత స్థాయి ప్రత్యక్ష చర్చలు ప్రారంభమయ్యాయి. అమెరికా ప్రతినిధి బృందానికి ఆ దేశ వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్ నాయకత్వం వహిస్తుండగా, ఇరాన్ ప్రతినిధి బృందానికి స్పీకర్ మహ్మద్ బాగెర్ గాలిబాఫ్, విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ నాయకత్వం వహిస్తున్నారు. ఈ చర్చలకు ఖతార్, పాకిస్తాన్ దేశాలు మధ్యవర్తిత్వం వహిస్తున్నాయి.

లెబనాన్‌పై ఇజ్రాయెల్ నిరంతర దాడుల కారణంగా హార్ముజ్ జలసంధిని మళ్లీ మూసివేసినట్లు ఇరాన్ ప్రకటించిన తరుణంలో ఈ సమావేశం జరుగుతోంది. అయితే ఆ జలమార్గం అన్ని నౌకల రాకపోకలకూ తెరిచే ఉందని అమెరికా సైన్యం తెలిపింది.గత వారం టెహ్రాన్, వాషింగ్టన్ల మధ్య ప్రచురితమైన 14 అంశాల అవగాహన ఒప్పందం (MoU) లోని మొదటి నిబంధన ప్రకారం, ఇజ్రాయెల్, ఇరాన్ మద్దతు ఉన్న హిజ్బుల్లా, లెబనాన్‌తో సహా అన్ని రంగాలలో తక్షణమే కాల్పుల విరమణ జరగాల్సి ఉంది. అమెరికా వైస్ ప్రెసిడెంట్ - ఇరాన్ అగ్రనేతలతో సమావేశమయ్యారు. ఈ చర్చల్లో ప్రధానంగా ఇరాన్ అణు కార్యక్రమం, ప్రాంతీయ స్థిరత్వం, అత్యంత కీలకమైన హార్ముజ్ జలసంధిని తెరిచి ఉంచడం వంటి అంశాలపై దృష్టి సారించారు.

**NSD**

--------------------------------

**EVE-IMD WEATHER**

ఈ నెల 27వ తేదీ వరకు అస్సాం, మేఘాలయ రాష్ట్రాలలో అత్యంత భారీ వర్షాలు కురిస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. అరుణాచల్ ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, సిక్కింలలో కూడా ఇటువంటి పరిస్థితులే ఉంటాయని పేర్కొంది. రానున్న 3, 4 రోజుల వరకు ఆంధ్రప్రదేశ్, బీహార్, కర్ణాటక, కేరళ, మాహె, కొంకణ్, గోవా, లక్షద్వీప్, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపుర, ఒడిశా, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్, తెలంగాణ రాష్ట్రాలలో భారీ వర్షాలు కురిస్తాయని ఆ శాఖ తెలిపింది. అలాగే రాజస్థాన్, బీహార్, జార్ఖండ్, ఒడిశా రాష్ట్రాలలో రేపటి వరకు ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది.

**NSD**

--------------------------------

**WOMEN'S T20 WORLD CUP**

మహిళల ICC టీ20 ప్రపంచ కప్ లో భాగంగా నిన్న రాత్రి మాంచెస్టర్‌లో జరిగిన గ్రూప్-ఎ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా 6 వికెట్ల తేడాతో భారత్ ను ఓడించింది. భారత్ నిర్దేశించిన 159 పరుగుల లక్ష్యాన్ని దక్షిణాఫ్రికా ఇంకా 5 బంతులు మిగిలి ఉండగానే 4 వికెట్లు కోల్పోయి 161 పరుగులు చేసింది. అంతకుముందు, టాస్ గెలిచిన భారత్ మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 158 పరుగులు చేసింది.

**NSD**

--------------------------------

**VAISHNAW-RAJASTHAN VISIT**

రాజస్థాన్ లోని బీకనేర్ రైల్వే స్టేషన్‌లో లాల్ ఘర్ – సబర్మతి రైలును కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన .... రాజస్థాన్ సరిహద్దు ప్రాంతమంతటా రైల్వే నెట్‌వర్క్ ను ఏర్పాటు చేయడానికి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా సరిహద్దు ప్రాంతాల్లో నివసించే ప్రజలకు రైల్వే అనుసంధానం కల్పించవచ్చని, జాతీయ భద్రత దృష్ట్యా ఇది వ్యూహాత్మకంగా ఎంతో

ముఖ్యమని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా భారతీయ రైల్వేల ఆధునీకరణ వేగంగా కొనసాగుతోందని, దేశంలోని 1,300 రైల్వే స్టేషన్లలో ఆధునీకరణ పనులు జరుగుతున్నాయని, వాటిలో రాజస్థాన్‌లోని అనేక స్టేషన్లు కూడా ఉన్నాయని తెలిపారు.

**NSD**

--------------------------------

**SHUKLA MP-I 22.06.2026**

**BRICS - NSA MEETING**

India will host a two-day meeting of BRICS National Security Advisers in New Delhi beginning today. National Security Advisor Ajit Doval will chair the gathering, which brings together security chiefs from the bloc's 11 member countries. These include India, Brazil, China, Egypt, Ethiopia, Indonesia, Iran, Russia, Saudi Arabia, South Africa and UAE. The meeting will focus on the theme 'Non-traditional security challenges confronting the world today', with discussions centred on the rapidly evolving nature of national security threats and the role of new technologies in emerging security risks. Delegates will also examine cybersecurity, digital vulnerabilities and artificial intelligence-driven threats. National Security Advisers and heads of delegation will review outcomes from recently held BRICS Joint Working Groups on Counter-Terrorism and Security in the Use of Information and Communication Technologies. The gathering takes place as India holds the BRICS Chairship for the fourth time in 2026, having previously led the grouping in 2012, 2016 and 2021. India's chairmanship operates under the theme 'Building for Resilience, Innovation, Cooperation and Sustainability', reflecting Prime Minister Narendra Modi's people-centric vision articulated at the 2025 Rio Summit. The bloc's agenda has expanded considerably beyond its initial economic focus to encompass three core pillars - political and security cooperation, economic and financial partnership, and people-to-people exchanges. China has confirmed that its Foreign Minister Wang Yi will attend the meeting. Chinese Foreign Ministry said that Mr Wang will exchange views with other BRICS member states on the current international security

situation and major international and regional issues.

**AGENCIES/MEA/0436**

**SHUKLA MP-I 22.06.2026**

**PREZ - KUNO NATIONAL PARK**

President Droupadi Murmu will visit Kuno National Park in Madhya Pradesh's Sheopur district today. During her visit, she will go on a safari in the park from 6:30 AM to 8 AM and review the progress of the cheetah reintroduction project. She will also interact with members of the Sahariya tribe who work as Cheetah Mitras, cheetah trackers, local forest staff and tourist guides to learn about their experiences and role in the project.

After the visit, the President will leave Sheopur for Gwalior and later return to New Delhi on a special Indian Air Force aircraft.

**CB/ABHINAV GOEL/BHOPAL/MAIL/0352**

**SWATI EP-II 21.06.2026**

**REV IRAN-US SWISS TALKS**

The United States and Iranian delegation have begun high-level direct talks at Bürgenstock in Switzerland aimed at strengthening the fragile interim agreement between the two countries and advancing efforts to end the West Asia conflict. US Vice-President, JD Vance is leading the US delegation while Iran’s delegation is being led by Speaker Mohammad Bagher Ghalibaf and Foreign Minister Abbas Araghchi. The talks are being mediated by Qatar and Pakistan.

The meeting comes as Tehran said, the Strait of Hormuz is closed again over Israel’s continued attacks on Lebanon, but the US military said the waterway remains open to all vessels.

The first clause of the 14-point Memorandum of Understanding (MoU) between Tehran and Washington published last week requires a ceasefire on all fronts including Lebanon, where fighting has escalated between Israel and the Iranian-backed armed group Hezbollah.

US Vice President met top Iranian leaders with discussion focusing on Iran’s nuclear programme, regional stability and keeping the vital Strait of Hormuz open.

Speaking to media ahead of the meeting. US Vice President JD Vance called it a historic moment as peace talks between the two countries. He said, the goal was to turn over a new leaf to transform the relationship between the US and Iran.

The US delegation which comprises Special Envoy Steve Witkoff, and President Donald Trump's son-in-law Jared Kushner also held a meeting with the Pakistani mediating team today while the Iranian negotiating team and Qatari mediators also held talks in Burgenstock.

Meanwhile as the peace talks began, US President Donald Trump today threatened to attack Iran again. In a social media post, President Trump said Iran might face a similar or more intense attack if it did not stop its proxies, or Hezbollah, in Lebanon, from causing trouble.

On the other hand, according to the Iranian media, President Masoud Pezeshkian has stated that 6 billion US dollars in frozen funds currently in Qatar's possession will be returned to Iran as part of the preliminary deal with the US to end the war**.** <><><>

**PTI/ANI/VIKAS/CB/2045**

**EVE-IMD WEATHER**

The India Meteorological Department has forecast extremely heavy rainfall over Assam and Meghalaya till 27th of this month. Similar conditions are expected to prevail over Arunachal Pradesh, Sub Himalayan West Bengal and Sikkim. According to IMD, heavy rainfall is expected to prevail over Andhra Pradesh, Bihar, Karnataka, Kerala, Mahe, Konkan, Goa, Lakshadweep, Nagaland, Manipur, Mizoram, Tripura, Odisha, Tamil Nadu Puducherry, Karaikal and Telangana for the next four to five days. The weather agency predicted thundersquall conditions over Rajasthan, Bihar, Jharkhand and Odisha till tomorrow.Meanwhile, the Met Departmenthas forecast thunderstorm accompanied with lightning and gusty winds over Delhi, Haryana, Chandigarh, Punjab, Andaman and Nicobar Islands, Andhra Pradesh, Chhattisgarh, Gangetic West Bengal, Himachal Pradesh, Jammu and Kashmir and Ladakh, Konkan, Goa, Madhya Pradesh, Maharashtra, Tamil Nadu, Puducherry, Karaikal, Telangana and Uttarakhand for the next four to five days. Meanwhile, IMD has predicted heat wave conditions in isolated pockets over Chhattisgarh, East Madhya Pradesh, East Uttar Pradesh and Telangana Vidarbha till 25th of this month. It added that hot and humid weather conditions are likely to prevail over North Interior

Karnataka and Odisha till tomorrow.

**SHUKLA MP-I 22.06.2026**

**PM - YOGA DAY**

Prime Minister Narendra Modi has expressed gratitude to people around the world for making the International Day of Yoga 2026 a global celebration. In a social media post, the Prime Minister said it is encouraging to see Yoga bringing together people from all walks of life, across nations, in the shared pursuit of wellness and good health. He expressed hope that the day would inspire more people to make Yoga a part of their daily lives in the times to come.

**CB/ISHANI/0354**

**SKS:MS NP-I 21.06.2026**

**GOYAL SCHOOL INAUGURATIION (MUMBAI METRO)**

Union Commerce and Industry Minister Piyush Goyal today inaugurated the newly constructed Liberty Garden Municipal School building in Malad and said investment in education is crucial for building a developed India. The G+6 school building has a capacity to accommodate around 1,530 students and is equipped with modern facilities, including digital classrooms, science and computer laboratories, a library and a multipurpose hall. Mumbai Mayor Ritu Tawde said the school would soon begin admissions under the CBSE curriculum and would benefit students from Malad and adjoining areas.<>**SANGEETA/DEVAPRIYO/MUMBAI/MAIL/0036 HRS**

**SHUKLA MP-I 22.06.2026**

**NTA UGC NET EXAM**

The National Testing Agency (NTA) will commence the UGC NET June 2026 examination from today. The national-level eligibility test will be conducted in Computer-Based Test (CBT) mode until 30th of this month, in two shifts each day. The UGC NET exam is conducted for candidates aspiring to qualify for the Junior Research Fellowship (JRF), Assistant Professor positions and admission to PhD courses.

The NTA has advised candidates to download their Admit Cards and carefully verify all examination details. It said that candidates must check their examination date, shift, timing and allotted examination centre before the exam day. Moreover, PwD or PwBD candidates have been advised to visit their allotted centres in advance to familiarise themselves with the location and facilities.

**CHIRAG/NET/0550**

**SHUKLA MP-II22.06.2026**

**WOMEN'S T20 WORLD CUP**

In Women's Cricket, riding on an unbeaten 81 runs by Marizanne Kapp, South Africa defeated India by 6 wickets in a group A match of ICC T20 World Cup in Manchester last night. Chasing a target of 159 runs set by India, South Africa scored 161 for four with 5 balls to spare. Tazmin Brits made 40 runs. For India Shree Charani scalped 3 wickets.

Earlier, India won the toss and elected to bat first. India scored 158 runs with the loss of seven wickets in their stipulated 20 overs. Shafali Verma was the highest scorer for India with 31 runs. For South Africa, Marizanne Kapp and Shabnim Ismail took two wickets each. Marizanne Kapp was adjudged as the Player of the Match.This match marked a major milestone for captain Harmanpreet Kaur, who became the first cricketer male or female to play 200 T20 internationals.

**CB/NET/0440**